నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023
JANAGAON
పేజీలు : 12
PAGES




కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

# టికెట్ ఇవ్వకుంటే సింగిల్‌గా పోటీ చేస్తా

- కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికైనా పునరాలోచించాలి
- టికెట్లు, ఇందిరమ్మ ఇళ్లు, యూనివర్సిటీ భూములు అమ్ముకున్న వ్యక్తి నాయిని
- పార్టీలో ఉండి మోసం చేసేవారి కోసమే నేను బరిలో ఉంటున్నా..
- సింహం గుర్తుతో ఇండిపెండెంట్‌గా ఎన్నికల్లోకి.. డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

'40 ఏళ్ల నుంచి పార్టీ కోసం కష్టపడుతూ ప్రజల మధ్య ఉంటున్న నాకు టికెట్ ఇవ్వకుండా ఇందిరమ్మ ఇళ్లు, యూనివర్సిటీ భూములు, స్థానిక ఎన్నికల్లో టికెట్లు అమ్ముకున్న దొంగ, పదవి పేరుతో దోచుకుంటున్న నాయిని రాజేందర్‌రెడ్డికి పశ్చిమ టికెట్ ఇచ్చి కాంగ్రెస్ అధిష్ఠానం నన్ను మోసం చేసింది. పార్టీలో ఉండి ద్రోహం చేసే వాళ్లకు టికెట్ ఇవ్వవద్దు. ఇప్పటికైనా అధిష్ఠానం పునరాలోచించి నాకు టికెట్ ఇవ్వాలి. లేకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా'నని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అధిష్ఠానానికి అల్టిమేటం జారీచేశారు. హనుమకొండలో బుధవారం ఆయన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ పార్టీలో ఉంటూ మోసం చేసేవారి కోసమే నేను బరిలో ఉంటున్నట్లు స్పష్టం చేశారు.

5లో

'ఉన్నత ఉద్యోగాన్ని వదిలి బీజేపీలో చేరిన.. పదకొండేళ్లుగా పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడ్డ.. సర్వేల ఆధారంగా టికెట్ ఇస్తామని చెప్పి పార్టీ జాతీయ నాయకులు నన్ను మోసం చేసిన్రు. సర్వేలన్నీ నాకే అనుకూలంగా వచ్చాయని చెప్పి ఇప్పుడు పొమ్మనలేక పొగ బెట్టిన్రు..' అంటూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ టికెట్ రాకపోవడంతో మనస్తాపం చెందిన ఆయన బుధవారం బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక ఎజెండా.. మ్యానిఫెస్టో లేని పార్టీ బీజేపీ అని, సిద్ధాంతం పేరుతో యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్నదని మండిపడ్డారు.
- హనుమకొండ, నవంబర్ 1

- పొమ్మనలేక పొగబెట్టారు..ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నరు
- విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్‌రెడ్డి మండిపాటు
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తే.. నమ్మించి మోసం చేశారని ఆవేదన
- బీజేపీకి రాజీనామా.. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడి

ఎజెండా.. మ్యానిఫెస్టో లేని పార్టీ బీజేపీ.. సిద్ధాంతం పేరుతో యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్నరు

# మ్యానిఫెస్టో లేకుండా ఏముఖంతో పోతరు?



హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- అవినీతి కాంగ్రెస్, మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పలు గ్రామాలు, తండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక

2

## మీ ప్రాంత బిడ్డను .. ఆశీర్వదించండి

అక్కున చేర్చుకోండి.. అభివృద్ధి చేస్తా..

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా
- జనగామ పట్టణంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసిన రాజేశ్వర్‌రెడ్డి
- మంగళ హారతులతో బొట్టుపెట్టి దీవించిన మహిళలు

8



బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి నుదుట బొట్టు పెడుతున్న మహిళ

## బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి



నెల్లుట్లలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం

- సీఎం కేసీఆర్ విప్లవాత్మక సంస్కరణలతో నెల్లుట్లకు జాతీయ అవార్డు
- బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

8

## పాలకుర్తి కాంగ్రెస్‌లో సీనియర్ల నారాజ్..!

- ఝాన్సీరెడ్డి ఒంటెత్తు పోకడే కారణం
- మూకుమ్మడి రాజీనామాలకు యోచన
- అభ్యర్థి కనీసం పరిచయం లేదని ఆవేదన
- దేవరుప్పులలో సమావేశమైన నియోజకవర్గ నేతలు

5